గాంధీ హాస్పటల్, సికింద్రాబాద్ నందు

# నిత్య అన్నదాన పథకం

## ప్రారంభం

తేది. 16-06-2016, గురువారం మధ్యాహ్నం 4 గం.లకు గాంధి హాస్పటల్ ఆవరణలో గల శివానంద విశ్రాంతి భవనం నందు రోగి సహాయకులకు (పేషెంట్ అటెండెంట్) ప్రతి రోజు సాయంత్రం ఉచిత అన్నదాన పథకము ప్రారంభించబడుచున్నది.

**సుఖీభవ** - స్వచ్ఛంద సేవా సంస్థ వారు రోగి సహాయకులకు ప్రతిరోజు రాత్రి 7 గం.లకు ఉచిత భోజనము ఏర్పాటు చేయుచున్నారు.

**ముఖ్య అతిధి :**

శ్రీ డా. లక్ష్మా రెడ్డి గారు, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు, తెలంగాణా ప్రభుత్వం.

**విశిష్ట అతిధులు :**

శ్రీ టి. పద్మారావు గారు, అబ్కారి శాఖామాత్యులు, తెలంగాణ ప్రభుత్వం.

శ్రీ డా. కె. లక్ష్మణ్ గారు, ఎం.ఎల్.ఎ., బి.జె.పి. స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ గారు, చలనచిత్ర పరిశ్రమ శాఖామాత్యులు, తెలంగాణ ప్రభుత్వం.

డా. జె. వెంకటేశ్వర రెడ్డి గారు, సూపరింటెండెంట్, గాంధీ హాస్పటల్.

డా. గౌడ జనార్ధన్ గారు, సేవా భారతి, రాష్ట్ర అధ్యక్షులు.

డా. రమణి గారు, వైద్య విద్యా సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వం.

మరియు గాంధీ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొనెదరు.

**సుఖీభవ** - స్వచ్ఛంద సేవా సంస్థ
గాంధినగర్, హైదరాబాద్ - 500 080.
ఫోన్స్. 9492385240, 040-65946464
Web : www.sukheebhava.com

సేవాభారతి, సికింద్రాబాద్.
ఫోన్. 9704870703

Regd. No.
233 / IV / 2015

# సుఖీభవ

స్వచ్ఛంద సేవా సంస్థ

మేమున్నాం ... మీ కోసం ...

రిజిస్టర్డ్ ఆఫీస్ : C-30, తిరుమల టవర్స్, గాంధినగర్, గోల్కొండ క్రాస్ రోడ్స్,
ఆర్టీసీ క్రాస్ రోడ్స్ దగ్గర, హైదరాబాద్ - 500 080.

Web : www.sukheebhava.com

Ph. : 9492385240, 9247179343,
040-65946464, 040-27675197

---

## గాంధీ హాస్పటల్, సికింద్రాబాద్ నందు

# నిత్య అన్నదాన కార్యక్రమము

**సుఖీభవ** అను మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నగర పేదలకు అనేక ప్రదేశాలలో ఉచితంగా అన్నదాన కార్యక్రమములు నిర్వహించుచున్నాము. ఈ కార్యక్రమములో భాగంగా **16-06-2016** వ తేదీన గాంధీ హాస్పటల్, సికింద్రాబాద్ ఆవరణలో గల శివానంద ఆశ్రమం నందు ప్రతిరోజు **రాత్రి 7 గం.లకు రోగులతో పాటు వచ్చు సహాయకులకు ఉచితంగా ఆహారం** (నిత్య అన్నదాన కార్యక్రమము) పథకం ప్రారంభించుట జరిగినది.

ఈ కార్యక్రమమును **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ లక్ష్మారెడ్డి గారు** ప్రారంభించగా, సుఖీభవ ట్రస్ట్ చైర్మన్ శ్రీ సుధాకర్ గారు, గాంధీ హాస్పటల్ సూపరింటెండెంట్ శ్రీ డా. జి. వెంకటేశ్వర రెడ్డి గారు, ఉస్మానియా హాస్పటల్ సూపరింటెండెంట్ డా. మూర్తి గారు, నిమ్స్ హాస్పటల్ సూపరింటెండెంట్ డా. మనోహర్ గారు, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శ్రీలత గారు, వైద్య విద్యా సంచాలకులు డా. రమణి గారు, సేవాభారతి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గౌడ జనార్ధన్ గారు, యునైటెడ్ వే ఆఫ్ ఇండియా సంస్థ హైదరాబాద్ ఇన్‌చార్జి రేఖా శ్రీనివాస్ గారు, యూసీ వాలంటరీ సంస్థ సంస్థాపకులు గుణరంజన్ గారు, మీనాక్షి ఫౌండేషన్

సంస్థాపకులు సేతురామన్ గారు, ఏకం ఫౌండేషన్, చెన్నయ్ వ్యవస్థాపకులు డా. సాయిలక్ష్మి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

బి.జె.పి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎం.ఎల్.ఎ. డా. కె. లక్ష్మణ్ గారు, సేవాభారతి రాష్ట్ర సలహాదారు శ్రీ ఎ. చంద్రశేఖర్ గారు, సేవాభారతి సికింద్రాబాద్ బ్రాంచి ఇన్‌ఛార్జి శ్రీ నరసింహమూర్తి గారు, అనేక ఇతర సేవా సంస్థల ప్రతినిధులు, గాంధీ హాస్పటల్ ఆర్.ఎం.ఒ. డా. శేషాద్రి గారు, ఆర్.ఎం.ఒ. డా. గుప్తా గారు, అనేక ఇతర ఆసుపత్రులకు చెందిన ప్రముఖ దాక్టర్లు, గాంధీ హాస్పటల్‌కు చెందిన ప్రముఖ దాక్టర్లు. సిబ్బంది కార్యక్రమమునకు హాజరైనారు. ఈ కార్యక్రమమును అన్ని పత్రికల మీడియా కవరేజ్ చేయుట జరిగినది. ఈ వివరాలు **17-06-2016** వ తేదీన అన్ని దినపత్రికలలో ప్రచురించుట జరిగినది.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోగాని లేదా నగరంలో ఎక్కడైనా ప్రమాదం సంభవించిన సమయాలలో **108** అంబులెన్స్ (ప్రభుత్వ ఉచిత వాహనము) వచ్చినప్పుడు పేషెంట్‌తోపాటు పేషెంట్‌కు చెందిన బంధువులు, స్నేహితులు కూడా సహాయకులుగా ప్రమాద ప్రదేశం నుండి అంబులెన్స్‌తో పాటు నేరుగా గాంధీ హాస్పటల్‌కు వచ్చుచున్నారు. వారి దగ్గర సమయానికి తగినంత డబ్బు లేకపోవుట వలన హాస్పటల్ ఉన్న రోజులలో అనేక ఇబ్బందులకు గురి అగుచున్నారు. కొన్నిసార్లు వారు ఆహారం కొనడానికి డబ్బులు లేక కేవలం నీరు త్రాగి రోజులు గడుపుచున్నారు. **గాంధీ హాస్పటల్‌కు చికిత్స కోసం వచ్చుచున్నవారు అందరూ నిరుపేదలే.**

ఈ ప్రధాన సమస్యను గుర్తించిన **సుఖీభవ - స్వచ్ఛంద సేవా సంస్థ**, వారికి తగిన సహాయం చేయుట మన బాధ్యతగా గుర్తించి మా సంస్థకు తగిన నిధులు లేకపోయినను ఈ పథకం **16-06-2016** వ తేదీన ప్రారంభించుట జరిగినది.

**ఈ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించుటకు గాను మీ అందరినుండి సహాయ సహకారములు కోరుచున్నాము.** మీరు సహృదయముతో ఈ కార్యక్రమమునకు సహకరించి మీ సహాయం ధన రూపేణా, ఆహార సంబంధ వస్తు రూపేణా లేక ఏ ఇతర

వస్తు రూపేణా మాకు అందించినచో ఈ కార్యక్రమమును విజయవంతంగా, నిర్విఘ్నముగా నిరంతరాయంగా నిర్వహించగలము. మీ సహాయ సహకారాలే మా స్వచ్ఛంద సేవా సంస్థ అభివృద్ధికి మరియు కొంతమంది ప్రజలకు సేవ చేసే భాగ్యము కలిగించును.

ఈ కార్యక్రమమును మరింత విస్తృతపరచి గాంధీ హాస్పటల్ మొత్తము అందరికి నిరంతరాయంగా (తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారు చేయుచున్నట్లుగా) ఉచితంగా ఆహారం అందించుటకు ప్రణాళిక చేయబడినది. అంతే కాక మీరు చేయుచున్న సహాయముతో పేషెంట్లకు అవసరమైన చేతి కర్రలు, వాకర్లు, స్ట్రైచర్లు మరియు ఇతర వస్తువులు ఉచితంగా ఇవ్వబడును.

మీ ఇంటిలో ఎవరిదైనా **పుట్టినరోజు** గాని, పెళ్ళిరోజు గాని, **షష్టిపూర్తి** రోజు గాని, **సంవత్సరీకము** రోజు గాని, కొత్తగా బిజినెస్ (వ్యాపారం) ప్రారంభిస్తున్నవారు **వ్యాపారం మంచిగా జరుగవలెన్న ఉద్దేశ్యముతో** గాని, లేక ఏ ఇతర ముఖ్య సందర్భములలో గాని, మీరు మాకు రూ. **5,000/-** డబ్బు అందించినచో మీ పేరు మీద ఒక రోజు గాంధీ హాస్పటల్ నందు పేదలకు అన్నదానము చేయబడును ( వివరములు మా వెబ్ సైట్ నందు చూడవచ్చును). లేదా మీకు తోచినంత డబ్బు సహాయము చేసినచో కొంతమందికి అన్నదానము చేయగలము లేదా ఆహార ప్యాకెట్లు మరియు త్రాగు నీరును ఉచితంగా అందించగలము.

**దేవుడు మనకు సరిపోయినంత మరియు కావలసినంత ఇచ్చాడు.**
**దాని నుండి మనం పేద ప్రజలకు కొంత సహాయం చేద్దాము.**

అంకిత భావంతో నగర పేద ప్రజలకు ప్రతి రోజు
ఉచితంగా సంచార వాహనం ద్వారా ఆహారం మరియు నీరు
పంపిణి చేయుచు ఇతర సేవా కార్యక్రమములు చేయుచున్న
స్వచ్ఛంద సేవా సంస్థ